# 202

III

Total No. of Questions – 16

Total No. of Printed Pages – 4

Regd. No.

## Part - II
## TELUGU, Paper – II
### (Second Language)

*Time : 3 Hours* | *Max. Marks : 100*

సూచన : (1) ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలో సమాధానాలు వ్రాయాలి.

(2) ఒక మార్కు జవాబులను కేటాయించిన ప్రశ్నల క్రింద వరుస క్రమంలో వ్రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యములను వ్రాయండి. 1 × 8 = 8

(1) ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహ మొనరించునో
యేరా తమ్ముడ! నన్ను జూడజనుదే వెన్నాళ్ళకో యుండి య
క్ష్వారాజీవ యుగంబు వాచె నిను గన్గొంటిన్ మీ భావమున్
నీ రాకల్ మదిగోరు చంద్రుపొడుపున్ నీరాకరంబుం బలెన్.

(2) ఈసును గోపము న్మదిపహించి పులోమజ వేడిమాటకై
గాసిలి మేనసొమ్ములుడిపి కన్నుల గ్రమ్మెడునీట జందనం
బోసరిలంగ జేసి శిరమొయ్యన వంచి కపోల పాళిపై
జేసముకొల్పి యొక్క యెడ జింతిలుచుండెను నంత లోపలన్.

II. ఈ క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

(1) అర్జునుడు కిరాతునితో పలికిన పలుకుల ఏవి ?

(2) "ఆకాంక్ష" ఖండిక ద్వారా కవి జాతికి ఏమని ప్రబోధమిచ్చాడు ?

III. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

(1) గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలు తెలపండి.

(2) కవిగా, నవలాకారునిగా బాపిరాజు విశిష్టతను వివరించండి.

IV ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానం వ్రాయండి. 2 × 4 = 8

(1) కొమురయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.

(2) రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి.

(3) 'ఎక్కడి గొంగళి అక్కడనే' నాటికలో అవినీతి తీరు తెన్నులను రచయిత ఎలా వివరించాడు ?

(4) 'కనువిప్పు' నాటిక సారాంశమేమిటి ?

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి 2 × 3 = 6

(1) శాంతిపరులకు నేలరా సత్యహింస.

(2) నిల్పవలె ధార్మిక లైబ్రరి, పాఠశాలయును.

(3) దానికీ కాస్త కూస్త దయా ధర్మం ఉన్నాయి.

(4) కొలువు కుదిరి ఎన్నాళ్ళయిందో

VI. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి 2 × 3 = 6

(1) ఎంత మోసమాయె కొమురయ్యా !

(2) పండించే వరకే పంట మనది.

(3) వెరీగుడ్, నిజాయితీ అంటే అట్లా వుండాలి.

(4) పెద్దోళ్ళకు దస్నోళ్ళు ఆసరన్నట్లు.

VII. క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2 × 2 = 4

(1) నిగమశర్మ స్వభావ మెట్టిది ?

(2) స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారెవరు ?

(3) పసివాడిపై కురిసే వర్ష స్వభావాన్ని తెల్పండి.

(4) బాల జీతగాని వేషధారణ తెలపండి.

VIII ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2 × 2 = 4

(1) ఎద్దును కొన్న కొత్తలో యజమాని ఎలా గౌరవించేవాడు ?

(2) 'ఉడుంపట్టు' పదబంధాన్ని వర్ణించండి.

(3) కుటుంబాలలో స్త్రీలపై అణచివేత ఎలా ఉండేది ?

(4) 'ది కిడ్' సినిమా గురించి రాయండి.

IX. ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ **ఒక వాక్యంలో** సమాధానాలు వ్రాయండి. 6 × 1 = 6

(1) పురారి అనగా ఎవరు ?

(2) తెలుగు పంచకావ్యాలలో ఒకదానిని పేర్కొనండి.

(3) ఇంద్రుని పురము ఏది ?

(4) గ్రామాలలో నిలువవలసిన వేవి ?

(5) గొలుసులో బలమైనదేమిటి ?

(6) పల్లెటూరి పిల్లగాడా–గేయ రచయిత ఎవరు ?

X. ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ **ఒక వాక్యంలో** సమాధానాలు వ్రాయండి. 6 × 1 = 6

(1) గోలకొండ పట్టణాన్ని రూపొందించిన ఇంజనీరు ఎవరు ?

(2) గోపీచంద్ రచించిన రెండు నవలల పేర్లు తెలపండి.

(3) విశ్వం పూర్తి పేరేమిటి ?

(4) బ్రహ్మ దేవునికి మొదట ఎన్ని తలలు ఉండేవి ?

(5) ఒడి బియ్యం ఆచారం దేనికి ప్రతీక ?

(6) చార్లీ చాప్లిన్ ఏ రస ప్రతిష్ఠాపనలో అద్వితీయుడు ?

XI. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. 1 × 6 = 6

(1) చంపకమాల

(2) ఆటవెలది

(3) తేటగీతి

XII. క్రింది ప్రశ్నలన్నింటికీ **ఒక వాక్యంలో** సమాధానములు వ్రాయండి. 6 × 1 = 6

(1) ప్రాస అనగా నేమి ?

(2) కంద పద్యంలో బేసి స్థానంలో ఏ గణం ఉండరాదు ?

(3) మత్తేభములోని గణాలు ఏవి ?

(4) సీస పద్యంలోని గణాలు ఏవి ?

(5) ఉత్పలమాల పద్యంలో ఎన్నో అక్షరానికి యతిస్థానం ఉంటుంది ?

(6) వేమనకు ఇష్టమైన పద్యం ఏది ?

XIII. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. 1 × 6 = 6

(1) ఛేకానుప్రాస (2) అతిశయోక్తి (3) లాటానుప్రాస

XIV. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానం వ్రాయండి. 6 × 1 = 6

(1) ఉపమానం అంటే ఏమిటి ?

(2) శబ్దాలంకారం అంటే ఏమిటి ?

(3) చిటపట చినుకులు పటపట కురిసెను, ఇందులో ఏ అలంకారము ఉంది ?

(4) ఉపమేయానికి, ఉపమానానికి అభేదంగా చెప్పినట్లైతే అది ఏ అలంకారము అవుతుంది ?

(5) అలంకారాలు ఎన్ని రకాలు ?

(6) అంత్యానుప్రాసకు ఉదాహరణ వ్రాయండి.

XV. ఈ క్రింద పేర్కొన్న పదాలు ఆధారంగా చేసుకొని ఆదాయ పత్రం కొరకు విజ్ఞాపన చేయడానికి వెళ్ళినపుడు అధికారితో సంభాషణ. 1 × 6 = 6

(ఆదాయ పత్రం – దరఖాస్తు – జతపరచు – ఉపకారవేతనం)

XVI. (అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 5 × 1 = 5

(1) క్రియ అంటే ఏమిటి ?

(2) అవ్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి

(3) 'రాణి మంచి తెలివిగల పిల్ల' వాక్యంలో విశేషణ మేది ?

(4) 'వీడు అబద్ధాల పుట్ట' వాక్యంలో 'వీడు' భాషా భాగం ?

(5) నామవాచకం అంటే ఏమిటి ?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు అన్నింటికి ఒక వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 5 × 1 = 5

(1) 'కుక్క అన్నం తిన్నాడు' అనే మాటకు సరైన రూపం ఏమిటి ?

(2) 'విద్యార్ధి' పదం సరైన రూపం రాయండి.

(3) భావదోషానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

(4) 'పిల్లలు అల్లరి చేసినాడు' వాక్యంలో దోషం ఏమిటి ?

(5) వాక్య దోషాలు ఎన్ని రకాలు ?